క్లుప్తంగా

నేడు కంటి వైద్యశిబిరం

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ కోఆర్డినేటర్ వీరేందర్ బుధవారం తెలిపారు. ఈ వైద్యశిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎక్సైజ్ కానిస్టేబుల్‌కు రివార్డ్ అందజేత



ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ చేతుల మీదుగా రివార్డు అందుకుంటున్న ఆంజనేయులు

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న రావుల ఆంజనేయులు బుధవారం నల్లగొండ జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అధికారి లక్ష్మణ్‌నాయక్ చేతుల మీదుగా రూ.3వేల రివార్డు అందుకున్నారు. ఇటీవల తిరుమలగిరి మండలంలోని వెలిశాల వద్ద లారీలో అక్రమంగా తరలిస్తున్న బెల్లం నిల్వలు, సారాయి పట్టివేతలో చాకచక్యంగా పనిచేసినందుకు ఆయనను అధికారులు అభినందించి రివార్డు అందజేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రజిత, ఎస్ఐలు మూర్తి, జయప్రకాష్, సిబ్బంది ఉన్నారు.

మాజీ మంత్రి దామోదర్‌రెడ్డిని కలిసిన కౌన్సిలర్లు



మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కౌన్సిలర్లు

సూర్యాపేట : హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని బుధవారం పట్టణ కౌన్సిలర్, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బైరు శైలేందర్, కౌన్సిలర్ షేక్ జహీర్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కరపత్రాల విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై ఈ నెల 11న హైదరాబాద్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించే మేధావుల సంఘీభావ సభను విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి సంపత్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో మాదిగ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో సంఘీభావ సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు జానయ్య, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి సతీష్, కార్యవర్గ సభ్యులు సంజయ్ వసంత, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్షయ రహిత సమాజానికి కృషి చేయాలి



రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్యులు

నాగారం : క్షయ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఫణిగిరి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో టీబీ ఆక్టివ్ కేస్ ఫైండింగ్‌లో భాగంగా క్షయ నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్త పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ మాలోతు బిచ్చునాయక్, వైద్యసిబ్బంది సరస్వతి, యాదగిరి, ప్రవీణ్‌రెడ్డి, కళ్యాణి, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలలో వసతులు కల్పించాలి

అర్వపల్లి : అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వం వసతులు కల్పించాలని పూలే, అంబేద్కర్ ఆశయ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య కోరారు. బుధవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలకు అనేక చోట్ల సొంత భవనాలు లేక అద్దె భవనాలు, పాఠశాలల్లో శిథిలమైన గదుల్లో నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతి వారానికి ఒకసారి చిన్నారుల తల్లిదండ్రులు, గర్భిణులు సమావేశాన్ని నిర్వహిస్తారని, ఆ సమయంలో మరుగుదొడ్లు లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సమావేశంలో ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నర్సయ్య, దాసరి భిక్షం, హమీద్, రవి, వెంకన్న, భిక్షమయ్య పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండలంలోని వెలిశాల గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనం, రూ.14లక్షలతో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వందశాతం అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జెమ్మిలాల్, పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, సుంకరి జనార్దన్, వేణురావు, కుంభం సతీష్‌గౌడ్, కందుకూరి అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.15వందల కోట్లతో అభివృద్ధి పనులు

అర్వపల్లి : గడిచిన ఏడాది కాలంలో నియోజకవర్గానికి రూ.1500కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మందుల సామేల్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పర్సాయపల్లిలో రోడ్డు, కల్వర్టు, వేల్పుచర్లలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, కోడూరులో ఎస్సీ, బీసీ కమ్యూనిటీహాల్స్, పల్లె దవాఖానాల ప్రారంభం, అంగన్‌వాడీ కేంద్రానికి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశాలలో ఆయన మాట్లాడారు. గతంలో నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా అభివృద్ధి పనులు తాను చేపడుతున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాలలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి, జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, మాజీ జెడ్పీటీసీ కొరపిడత అవిలయ్య, దేశగాని పాపయ్యగౌడ్, బైరబోయిన మహరాజు, సైదులు, మారోజు బ్రహ్మచారి, ఊట్కూరి రవీందర్, సంగు జానయ్య, నిద్ర సంపత్, దాసరి సోమయ్య, గుయ్యని బాబు, వజ్జె రవి, చిక్కుల శేఖర్, సామ రవీందర్‌రెడ్డి, శ్రీను, వెంకన్న, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : వెలిశాలలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్



అర్వపల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

అంగన్‌వాడీలను బలోపేతం చేస్తాం : ఎమ్మెల్యే

నాగారం : అంగన్‌వాడీల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ఎంఆర్‌ఈజీఎస్ నిధులు రూ.12లక్షల వ్యయంతో అంగన్‌వాడీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఆటల కోసం మౌలిక వసతులను కల్పిస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మారయ్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, కడియం పరమేశ్వర్, ఎల్మకంటి సోమన్న, యారాల ఇంద్రాసేనారెడ్డి, పాశం యాదవరెడ్డి, బండగొర్ల జనార్దన్, రాంమూర్తి, కాశీ వెంకటేశ్వర్లు, లింగమల్లు, వీరమల్లుగౌడ్, వెంకటభిక్షం, ముకుందారెడ్డి, వెంకన్న, రమేష్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సువెన్ ఫార్మా కంపెనీని సీజ్ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కొత్తపల్లి రేణుక

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలో జనావాసాల మధ్య ఉన్న సువెన్ ఫార్మా కంపెనీని సీజ్ చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక లెనిన్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 30ఏళ్ల క్రితం సూర్యాపేట పట్టణంలో తప్పుడు పద్ధతుల్లో నకిలీ సంతకాలతో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చి నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు తెచ్చుకుని పరిశ్రమను ఏర్పాటు చేశారని, ఈ కంపెనీపై అనేకమంది ఫిర్యాదులు చేసినా నేటికీ అధికారులు, ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఆ కంపెనీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారే తప్ప ప్రజల ప్రాణాలను పట్టించుకోవడం లేదని వాపోయారు. సమావేశంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు పేర్ల నాగయ్య, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, జయమ్మ, సంతోషిమాతా, వీరబాబు, పద్మ, ప్రవీణ్, గంగరాజు, ఏసు, శంకర్ ఉన్నారు.

సొసైటీని బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్ సైదులు

తుంగతుర్తి : తుంగతుర్తి రైతు సేవా సహకార సంఘం టర్నోవర్ రూ.25కోట్లకు చేరిందని, సొసైటీ బలోపేతానికి మరింత కృషి చేయాలని డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో రూ.8కోట్లు ఉన్న సొసైటీ టర్నోవర్‌ను 5ఏళ్ల కాలంలో రూ.25కోట్లకు చేర్చామన్నారు. సమావేశంలో సొసైటీ సీఈఓ వందనపు వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మోడెం శ్రీలత, డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, రామచంద్రు, భిక్షంరెడ్డి, మజీద్, యాకయ్య, ఈదప్ప, మల్లయ్య, రామనర్సమ్మ, పూలమ్మ, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్ పాల్గొన్నారు.

భూమిలేని వారికి రూ.12వేలు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాములు

భానుపురి (సూర్యాపేట) : భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12వేలు విడుదల చేయాలని, అందుకు అన్ని సంఘాలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ములకలపల్లి రాములు అన్నారు. బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికులు–పాలకుల వాగ్దానాలు–సంక్షేమ పథకాల అమలు అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధిహామీలో 100రోజులు పనిపొందిన కుటుంబాల ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్‌పుస్తకాల ఆధారంగా రూ.12వేల పథకానికి ఎంపిక చేయబోతున్నట్లుగా వార్తలొస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు మాట్లాడారు. గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వివిధ సంఘాల నాయకులు వరికుప్పల వెంకన్న, పేర్ల నాగయ్య, బొడ్డు శంకర్, ఆవుల నాగరాజు, నారబోయిన వెంకట్‌యాదవ్, కోట గోపి, మద్దెల జ్యోతి, నజీర్, కరీం, శ్రీకాంత్, సాయి కుమార్, సైదమ్మ, నాగమణి, కిరణ్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

జన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్



సైన్స్ ఫెయిర్, రంగోళి కార్యక్రమంలో పాల్గొని ముగ్గులు వేసిన విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల– 2లో బుధవారం జన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జన్య సైంటిఫిక్ రంగోళి, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్య ఫౌండేషన్ – సువెన్ ఆధ్వర్యంలో సమకూర్చిన బోధన, అభ్యసన పరికరాలతో తరగతి గదిలో నేర్చుకున్న సైన్స్, గణితం అంశాలను విద్యార్థులు ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. ఇలాంటి వినూత్న కార్యక్రమం నిర్వహించి విద్యార్థులలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించినందుకు సైన్స్ ఫెయిర్‌లో ప్రాజెక్టులు తయారు చేసిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు అంకతి వెంకన్నను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు ఆర్.మురళీకృష్ణ, శ్రీనివాసరావు, కరుణాకర్, రమేష్, సుజాత, శ్రీరాములు, రసీదు, వెంకటేశ్వర్లు, గన్న శ్రీనివాస్, జన్య సభ్యులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పదోతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి



మాట్లాడుతున్న వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ రవీంద్ర

తిరుమలగిరి : విద్యార్థులు కష్టపడి చదివి పదోతరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ రవీంద్ర కోరారు. బుధవారం పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ కనబర్చాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, పాఠశాల హెచ్ఎం దామెర శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్, గజ్జెల అశోక్, బి.రాజు, సత్యనారాయణ, రవీందర్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలు, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన



తుంగతుర్తిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ క్రాంతికుమార్

తుంగతుర్తి : మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ క్రాంతికుమార్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు, యువతి, యువకులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసాలకు గురికావొద్దన్నారు. సైబర్ మోసాలపై 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

అర్వపలి : మండల పరిధిలోని తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం షీ టీమ్స్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు తదితర విషయాలపై పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు సైబర్ నేరాల బారినపడకుండా ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ కళాబృందం కళాప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ బాలకృష్ణ, హెచ్ఎం కుంభం ప్రభాకర్, సిబ్బంది వెంకట్‌రమణ, గోపయ్య, గురులింగం, కృష్ణ, చారి పాల్గొన్నారు.

మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి జరిమానా

చివ్వెంల(సూర్యాపేట): మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి జరిమానా విధిస్తూ సూర్యాపేట జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గోపు రజిత బుధవారం తీర్పు వెలువరించారు. 2020 మే నెలలో సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి అద్దెకు ఉంటున్న మహిళ ఒంటరిగా ఉన్న సమయంలో పక్కనే అద్దెకు ఉంటున్న మోతె మండలం రావిపహాడ్ గ్రామానికి పొడపంగి హరిబాబు అసభ్యంగా ప్రవర్తించాడు. సదరు మహిళ జరిగిన విషయం భర్తకు చెప్పడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి ఎస్ఐ భిక్షపతి కేసు నమోదు చేశారు. ఈ కేసు తుది విచారణలో భాగంగా పలువురు సాక్షులను విచారించిన న్యాయమూర్తి పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. హేమలతనాయుడు వాదనలతో ఏకీభవిస్తూ నిందితుడికి రూ.3వేల జరిమానా విధించారు. జరిమానా చెల్లించకపోతే 30 రోజులు జైలు శిక్ష అమలు చేయాలని తీర్పు వెలువరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు కోర్టు కానిస్టేబుల్ సీహెచ్. రవికుమార్ సహకరించారు.

సక్రంనాయక్ మృతికి నివాళి

చివ్వెంల : మండలంలోని పాండ్యానాయక్‌తండాకు చెందిన పాస్టర్ ధరావత్ సక్రంనాయక్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. మృతదేహాన్ని పాస్టర్లు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారిలో పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దుర్గం ప్రభాకర్, గుగులోతు బాలాజీనాయక్, లాకునాయక్, ఏలియారాజ్, ప్రభాకర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో పనుల పరిశీలన

అర్వపల్లి : మండల పరిధిలోని కోమటిపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల చేపట్టిన మరమ్మతు పనులను ఎంపీడీఓ ఎం.సత్యనారాయణరెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనులకు సంబంధించిన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట హెచ్ఎం ఉల్లెందుల సైదులు, ఉపాధ్యాయురాలు సృజన, ఆర్ఐ పాటి వెంకట్‌రెడ్డి ఉన్నారు.

ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



సూర్యాపేట టౌన్ : ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం



మద్దిరాలలో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వీరన్న

సూర్యాపేట టౌన్ : ఆటోడ్రైవర్‌లు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా బుధవారం పట్టణంలోని కోర్టు చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియమాలపై ఆటోడ్రైవర్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆటోడ్రైవర్లు ప్రతిఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, తక్కువ దూరం ఉన్న రాంగ్‌రూట్‌లో ప్రయాణించొద్దన్నారు. ఆటోలు కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, రోడ్డు మీద వెళ్తున్నప్పుడు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా డ్రైవింగ్ చేయాలన్నారు. ప్రతి ఆటోకు కచ్చితంగా నంబర్ ప్లేట్ ఉండాలని, మైనర్‌లకు వాహనాల ఇవొద్దని సూచించారు. కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనాలు నడపొద్దు

మద్దిరాల : మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని ఎస్ఐ ఎం.వీరన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండలానికి చెందిన ఆటోడ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి మాట్లాడారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అర్వపల్లిలో ఆటోడ్రైవర్‌లకు ఎస్ఐ సీహెచ్.బాలకృష్ణ బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతిఒక్కరు రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రామకోటి, పోలీసులు, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

ధరలను నియంత్రించడంలో కేంద్రం విఫలం



సర్వే చేస్తున్న ఐద్వా సభ్యులు

భానుపురి (సూర్యాపేట) : రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి ఆరోపించారు. బుధవారం ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక వాణిజ్య భవన్ సెంటర్‌లో నిత్యావసర వస్తువుల ధరలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నిత్యావసర ధరలు పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక చట్టాలు వచ్చినప్పటికీ మహిళలపై జరుగుతున్న దాడులు, హింస తగ్గడం లేదని, చట్టాలను సమర్థంగా అమలు జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు మేకనపోయిన సైదమ్మ, పిండిగ నాగమణి, చిత్రం భద్రమ్మ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోదాదేవి అమ్మవారి ఊరేగింపు



గోదాదేవిని ఊరేగిస్తున్న భక్తులు

తుంగతుర్తి : మండల కేంద్రంలో శ్రీపట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకొని భక్తులు బుధవారం గోదాదేవి అమ్మవారిని గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి, అమ్మవారికి సారె సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో 24వ రోజు దీపాలంకరణ నిర్వహించి, గోదాదేవికి భక్తులు మంగళహారతులతో పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదల వితరణ చేపట్టారు. ఈ నెల 10న ముక్కోటి ఏకాదశి, 11న కూడార్రై, 13న గోదాదేవి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు కాటూరి రామాచార్యులు తెలిపారు.

క్షేత్ర సందర్శనకు వెళ్లిన ఆయిల్‌పామ్ రైతులు



అంపాపురంలో ఆయిల్ పామ్ సాగును పరిశీలిస్తున్న రైతులు

తుంగతుర్తి: ఆయిల్ పామ్ తోటల సాగులో మెళకువలు తెలుసుకొనేందుకు తుంగతుర్తి డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన రైతులు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా అంపాపురం గ్రామానికి క్షేత్ర సందర్శనకు వెళ్లారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ సాగు చేయాలనుకునే రైతులు క్షేత్ర సందర్శకు వెళ్లి పంట దిగుబడి, పంటను అమ్ముకునే విధానాన్ని నేరుగా తెలుసుకోవాలన్నారు. అనంతరం అంపాపురంలో ఉన్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని రైతులు సందర్శించి అక్కడ ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యాన అధికారిని వి.ప్రమిత, పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ జే. హరీష్, జూనియర్ మేనేజర్ శశికుమార్, ఫీల్డ్ ఆఫీసర్ అశోక్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, భద్రాచలం, నాగరాజు,, రమేష్, కరుణాకర్, ఏఈఓలు పాల్గొన్నారు.

12నుంచి మండలాల స్థాయి క్యారమ్ బోర్డు పోటీలు

నూతనకల్ : మద్దిరాల మండల పరిధిలోని చిననెమిల గ్రామంలో ఈ నెల 12, 13, 14 తేదీల్లో నిర్వహించే ఉమ్మడి మండలాల స్థాయి క్యారమ్ బోర్డు పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పోటీలో పాల్గొనేందుకు ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పోటీలో మొదటి బహుమతి రూ.4016లు, షీల్డు, ద్వితీయ బహుమతి రూ.3016లు, షీల్డు, తృతీయ బహుమతి రూ.2016లు, షీల్డు, చతుర్ధ బహుమతి రూ.1016లు, షీల్డు అందించనున్నట్లు తెలిపారు. క్రీడల్లో పాల్గొనే వారు 99122 83845, 63054 83386కు సంప్రదించాలన్నారు. పాల్గొనే వారు ఈ నెల 11వతేదీ వరకు ప్రవేశ రుసుం రూ.200లు చెల్లించాలని తెలిపారు.

స్వచ్ఛందంగా మైనర్ కాల్వ మరమ్మతులు

అర్వపల్లి : ఎస్సారెస్పీ కాల్వకు గోదావరి జలాలు విడుదల చేయడంతో నీరు సాఫీగా సాగక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో చేసేదిలేక మండలంలోని ఆయా ప్రాంతాల పరిధిలోని రైతులు స్వచ్ఛందంగా మరమ్మతులు చేసుకుంటున్నారు. మండల పరిధిలోని సూర్యనాయక్‌తండా, మంగళితండా ప్రాంతాలలోని ఎస్సారెస్పీ 19–ఎల్ మైనర్ కాల్వ కంపచెట్లతో నిండి మట్టితో పూడిపోవడంతో బుధవారం ఆయా తండాల రైతులు స్వచ్ఛందంగా జేసీబీతో కాల్వను తాత్కాలికంగా మరమ్మతు చేయించుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం శాశ్వతంగా కాల్వల మరమ్మతు చేపట్టాలని అన్నదాతలు కోరుతున్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

అర్వపల్లి : మండల పరిధిలోని సూర్యానాయక్‌తండాలో గ్రామ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బిక్కునాయక్, సంజీవనాయక్, సోమ్లా, భద్రు, వీరారెడ్డి, భీమా, రవి, నాగులు, సూర్యం, రమేష్, గోవింద్, చందు, సురేందర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దాతల సహకారం అభినందనీయం

పెన్‌పహాడ్ : పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి సహకారం అభినందనీయమని పాఠశాల హెచ్ఎం పి.నర్సయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని దోసపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి సద్దల వంశీ తండ్రి సద్దల యాదగిరి జ్ఞాపకార్థం రూ.5వేల విలువ చేసే గ్రీన్‌బోర్డులను అందజేశారు. ఈ సందర్భంగా దాత వంశీకి పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత మామిడి వెంకన్న, ఆర్.వెంకటేశ్వర్లు, ఏ.విజయకుమారి, వై.వెంకన్న, విప్లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి స్థల పరిశీలన

నూతనకల్ : మండల పరిధిలోని టీక్యాతండాకు మంజూరైన నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీఓ సునిత బుధవారం గ్రామంలో స్థలాన్ని పరిశీలించారు. గ్రామ పరిధిలోని 225సర్వే నంబర్‌లో ఉన్న ప్రభుత్వ స్థలంలో కొంత మంది గడ్డివాములు పెట్టగా వారికి నోటీసులు అందజేశారు. సర్వే చేయించి స్థలాన్ని గుర్తించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

ఉద్యమకారులకు గౌరవం ఇవ్వాలి

పెన్‌పహాడ్ : తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు సముచిత గౌరవంతో పాటు, కనీస సౌకర్యాలు కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు, ఉద్యమకారులు రణపంగ సైదులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులవి గొంతెమ్మ కోరికలు కావని, సుమారు 14సంవత్సరాల పాటు ఇల్లు, వాకిలి వదిలేసి తెలంగాణ ఉద్యమంలో మమేకమై కేసులపాలయ్యామని అన్నారు. సమావేశంలో నరేష్, గండికోట ముత్తయ్య, దాచేపల్లి సుధాకర్, అంజి, వెంకట్, హరిబాబు, భరత్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మద్దిరాల : అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను మండల పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఎస్ఐ వీరన్న తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని వెంకంపాడుకు చెందిన గణేష్ తన ట్రాక్టర్‌తో మండలంలోని పీర్యానాయక్‌తండా శివారులో గల పాలేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా తండా సమీపంలో పట్టుకోని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

అర్వపల్లి : మండల పరిధిలోని కోడూరుకు చెందిన చెంచెల సుగుణమ్మ అనారోగ్యానికి గురికావడంతో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి వైద్య ఖర్చుల కోసం బుధవారం రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట దేశగాని పాపయ్యగౌడ్, మారోజు బ్రహ్మచారి, కాసం హరిబాబు, మాజీ సర్పంచ్‌లు గుయ్యని బాబు, సంగు వెంకన్న, నిద్ర సంపత్, నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

నూతనకల్ : మండల పరిధిలోని సోమ్లాతండాలో శతాధిక వృద్ధురాలు బుధవారం మృతి చెందింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన గుగులోతు బాలమ్మ (110) సంవత్సరాలు ఆరోగ్యంగా జీవించినట్లు తెలిపారు. మృతురాలికి నలుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు.

వైభవంగా నక్షత్ర నీరాజనం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం 24వ రోజు నక్షత్ర నిరాజనం, మంగళ నీరాజనం చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు గోదాదేవికి కుంకుమార్చన నిర్వహించారు.